RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 99 పేజీలు - 08 శనివారం 07 మార్చి 2026

## తొలి పలుకు


అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## 9నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు

ఈ సమావేశాల్లోనే స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం

ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు




## ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

- లొంగిపోవాల్సిందేనన్న ట్రంప్



తొలి అక్షరం/వాషింగ్టన్,మార్చి 6 : ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా

మిగతా2లో...

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

- కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీ



తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 6: ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రానున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి జస్టిస్ లీసా గిల్‌ను ఏపీ హైకోర్టుకు బదిలీ

మిగతా2లో...

## 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు

అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం


3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం

స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్

లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా..?

అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు



తొలి అక్షరం/అమరావతి,మార్చి 6 : రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్య మంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ



సందర్భంగా సీఎం ప్రసంగించారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల

మిగతా2లో...

## ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

మీ అందరి మద్దతుతోనే గెలిచాం

మాటలు, మూటలతో గెలిచి రాలేదు

మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు

వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా..


మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 6:చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన


మిగతా2లో...

## టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకరణ




## సివిల్స్ ఫలితాలు విడుదల

● సత్తాచాటిన తెలుగు అభ్యర్థులు ● అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్




తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 6: సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష్ ధుల్ మూడో ర్యాంక్ పొందారు. రాఘవ్ ఝున్ ఝున్ వాలా నాలుగో ర్యాంక్ సాధించారు. ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్‌కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్‌కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్),

మిగతా2లో...




## నాచారం బ్రహ్మోత్సవాలకు కెసిఆర్‌కు ఆహ్వానం

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 6: బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను నాచారం గుట్ట శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ప్రతినిధులు కలిశారు. ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ఆహ్వాన పత్రికను , స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

మిగతా2లో...

## అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

● వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి ● సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 6 : అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు.

మిగతా2లో...

## మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

కొత్వాల్ గూడ ఎకో పార్క్ ప్రారంభించిన సిఎం రేవంత్



తొలి అక్షరం/రంగారెడ్డి,మార్చి 6 : మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘా టించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్ గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. నేను సీఎం అయిన తర్వాత రేషన్ కార్డు ఇచ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని అన్నారు.

మిగతా2లో...

## లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

నిందితుల ఆస్తులు అటాచ్ చేసిన ఇడి



# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

(మొదటి పేజీ తరువాయి)

లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. ప్లలె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బ్జడెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్ధంగా వినియోగించుకుందామన్నారు సీఎం. ప్లలెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నామని.. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తామన్నారు. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించేలా చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు ముఖ్యమంత్రి. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గిన్నీస్ రికార్డు సాధించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డేను నిర్వహించామన్నారు. 'రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి.. టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్లను 6-7 గంటల ప్రయాణం ఎవరైనా చేస్తారా? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడతారా? మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని సీఎం విమర్శించారు. తెలియకుండా జరిగిన నేరంకాదని.. కుట్రతోనే కావాలని చేసిన నేరం ఇది అని అన్నారు. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదికలో కూడా 'అది కల్తీ నెయ్యి' అని స్పష్టంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదని సీఎం అన్నారు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి నైవేద్యం కల్తీ చేసి క్షమాపణలు చెప్పరా అని నిలదీశారు. మత సామరస్యాన్ని గౌరవిస్తూ క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా అంటూ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు కొనసాగిస్తున్నామని, వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు.

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు. ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నా రు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండి పడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, దామోదర రాజనర్సింహాలు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)

మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ÷÷-ల ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖరరావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర సంబంధిత అధికారుల దృష్టికి తాను కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి అనేకసార్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ, ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదని చెప్పుకొచ్చారు. భూసేకరణకు సంబంధించిన భూమికి రూ. 2.54 కోట్ల పరిహారం లబ్దిదారులకు ప్రభుత్వం చెల్లించినప్పటికీ మధ్య దళారులు అడ్డుకుంటున్నారని అన్నారు.

# రాజ్యసభ నామినేషన్ల పరిశీలన

- స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ
- సింఘ్వీ, వేం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లే..

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 6:** రాజ్యసభ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పత్రాలు పరిశీలన శుక్రవారం పూర్తయింది. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన సాయి అనే వ్యక్తి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. రాజ్యసభ అభ్యర్థిగా బలపరుస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు నామినేషన్ పత్రాలు ఉండాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. కానీ ఆ సంతకాలు సాయి దాఖలు చేసిన నామినేషన్ పత్రాలపై లేవని అధికారులు వివరణ ఇచ్చారు. అందువల్ల ఈ పత్రాలను తిరస్కరించినట్లు వారు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అభిషేక్ సింఘ్వీకి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వరుసగా మరోసారి అవకాశం కల్పించింది. ఇక వేం నరేందర్ రెడ్డిని తొలిసారిగా రాజ్యసభకు ఎంపిక చేసింది. అసలు అయితే రాజ్యసభ సీటు ఒకటి అభిషేక్ మను సింఘ్వీకి కేటాయిస్తున్నట్లు పార్టీ అధిష్ఠానం గతంలో ప్రకటించింది. ఇక మరో రాజ్యసభ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చాలా మంది పోటీ పడ్డారు. దాదాపు 16 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసి .. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేశారు

# తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

- కాంగ్రెస్ అధిష్టానం నియామకం



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 6:** తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సీనియర్ నాయకురాలు, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఎర్రబెల్లి స్వర్ణకు వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు. 2002లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైన ఆమె, నగరానికి మొట్టమొదటి మహిళా మేయర్‌గా సేవలందించి నగరాభివృద్ధిలో తనదైన ముద్రవేశారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత ఉండటం వల్ల అధిష్ఠానం ఆమెపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. ఎర్రబెల్లి స్వర్ణ నియామకం పట్ల జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్వాలగూడలో ఎకో హిల్ పార్క్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బుద్వేల్ లేఅవుట్‌తో కలిపే రేడియల్ రోడ్-2 ఇంటర్‌చేంజ్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్లు రవి,ఎంఎల్ ఏలు ప్రకాష్ గౌడ్, మల్‌రెడ్డి రంగా రెడ్డి ,సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులుహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎకో హిల్ పార్క్ ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.

# నాచారం బ్రహ్మోత్సవాలకు కెసిఆర్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

ఆలయ అర్చకులు కేసీఆర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ , ఈవో రంగాచారి , అర్చకులు పాల్గొన్నారు.

# 9నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 6:** కేంద్ర బ్జడెట్‌పై రెండో దశ సమావేశాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి దశ సమావేశాలు అర్ధాంతరంగా వాయిదాపడ్డాయి. సభలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో సమావేశాల్ని వాయిదా వేశారు. రెండో దశ బ్జడెట్ సమావేశాల్లోనే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడతారు. తర్వాత దీనిపై చర్చ, ఓటింగ్ ఉంటాయి. ఈ పక్రియ ప్రారంభమయ్యే వరకు స్పీకర్ చైర్‌లో ఓం బిర్లానే ఉంటారు. సోమవారం ప్రారంభం కానున్న చర్చ సమయంలో మాత్రం ఆయన సాధారణ ఎంపీలాగే సభలో కూర్చుంటారు. పార్లమెంట్ నిబంధనల ప్రకారం ఒక ఎంపీగా.. తన స్పీకర్ పదవిని రక్షిస్తూ మాట్లాడే అవకాశం కూడా ఉంటుంది. తాజా సమావేశాలు ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. వచ్చే వారం లోక్‌సభలో స్పీకర్‌పై కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టబోతుంది. ఈ నేపథ్యంలో ఈ తీర్మానంపై ఉత్కంఠ నెలకొంది. అందుకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ప్రతి ఒక్కరూ సభలో చర్చ, ఓటింగ్ సందర్భంగా అందుబాటులో ఉండాలని ఆదేశించాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ గత నెలలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇచ్చాయి. దీనిపై ఈనెల 9, 10 తేదీల్లో చర్చ, అనంతరం ఓటింగ్ జరగనుంది. అందువల్ల ఈ రెండు రోజుల్లో తమ ఎంపీలు అందరూ సభకు హాజరవ్వాలని, అందుబాటులో ఉండాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ఈ మేరకు తమ ఎంపీలు సభలో ఉండి, ప్రభుత్వానికి మద్దతు తెలపాలని బీజేపీ సూచించింది. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని కోరుతూ గత నెలలో ప్రతిపక్షాలకు చెందిన 118 మంది ఎంపీలు సంతకాలు చేసి, నోటీసులు ఇచ్చారు. అయితే, నోటీసు ఇచ్చిన తర్వాత నుంచి సభ వాయిదా పడి కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

వేదిక ట్రూత్ సోషల్‌లో తాజాగా పోస్టు పెట్టారు. ఇరాన్‌తో యుద్ధం మొదలై నేటికి 7వ రోజు కావడంతో ట్రంప్ ఈ మేరకు స్పందించారు. ఇరాన్ లొంగిపోయిన అనంతరం దేశాన్ని ముందుకు నడిపించే నాయకత్వ ఎంపిక ఉంటుందని అన్నారు. ఆ తరువాత ఇతర మిత్రదేశాలతో కలిసి తాము ఇరాన్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. ఇరాన్‌కు అద్భుత భవిష్యత్తు ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే, ఇరాన్ యుద్ధంపై ఐరోపా దేశాల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ యుద్ధానికి యస్ చెప్పేది లేదని స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంఛెజ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం ఒక అసాధారణ తప్పిదమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై దాడులకు వీలుగా స్పెయిన్ దక్షిణ భాగంలో సైనిక స్థావరాలను కలిసి నిర్వహిద్దామన్న ట్రంప్ ఆఫర్‌ను కూడా ప్రధాని శాంఛెజ్ తిరస్కరించారు. ఇక యుద్ధం ఇలాగే మరో రెండు మూడు వారాల పాటు కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని ఖతర్ ఇంధన శాఖ మంత్రి తాజాగా హెచ్చరించారు. బ్యారెల్ ముడి చమురు ధర 150 డాలర్లకు చేరే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు.

# ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టులో తొలుత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏప్రిల్ నెలలో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీ హైకోర్టు చరిత్రలో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రికార్డు సృష్టించనున్నారు.

# టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకరణ

**తొలి అక్షరం/తిరుమల,మార్చి 6:** టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రికుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

# సివిల్స్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్), పుడారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్ లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్రదించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది. గతేడాది అంటే.. 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు.

# లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

- నిందితుల ఆస్తులు అటాచ్ చేసిన ఇడి

**తొలి అక్షరం/అమరావతి,మార్చి 6:** ఏపీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో పలువురి నిందితుల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యలకు సంబంధించిన రూ.441 కోట్ల ఆస్తులను శుక్రవారం అటాచ్ చేసింది ఈడీ. ఈ మొత్తంలో స్థిర, చరాస్తులు ఉన్నాయి. షెల్ కంపెనీల ద్వారా రూ.104 కోట్లు వీరు కొల్లగొట్టారంటూ ఈడీ వివరించింది.

ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. అటాచ్ చేసిన జాబితాలో బ్యాంక్ బ్యాలెన్స్‌లు, ఫిక్స్ డ్ డిపాజిట్లు, భూములు ఉన్నాయి. ఇక కసిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.

బూనేటి చాణక్యకి సంబంధించిన సంస్థల ఆస్తులను అటాచ్ చేసింది. దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థల ఆస్తులను అటాచ్ చేశారు. అలాగే మనీ లాండరింగ్ కేసులో భాగంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. తాత్కాలికంగా ఈ ఆస్తులను అటాచ్ చేసింది. హైదరాబాద్ ఈడీ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ చర్యలు తీసుకుంది.

## భక్తిశ్రద్ధలతో తిరుపతమ్మ తల్లి యాత్రకు బయలుదేరిన

# తొర్రూర్ బేడ (బుడగ) జంగాల భక్తులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 6:** విజయవాడ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తల్లి దర్శనార్థం తొర్రూర్ ప్రాంతానికి చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో పుణ్యయాత్రకు బయలుదేరారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ వార్షిక యాత్రలో భాగంగా శుక్రవారం తొర్రూర్ డివిజన్ నుండి భక్తుల బృందం బయలుదేరి వెళ్ళింది. ఈ యాత్రలో ముఖ్యంగా తొర్రూర్ బేడ (బుడగ) జంగాల భక్తులు ఈసారి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో కొంతమంది తుర్పాటి పున్న వెంకన్న – పద్మ దంపతులు, తుర్పాటి శివ గోపాల్ – వెంకటమ్మ దంపతులు,మరియు తుర్పాటి శీను – ఉమా దంపతులు తొలి అక్షరం దినపత్రిక జర్నలిస్టు పస్తం సాంబ – లక్ష్మి దంపతులు మరియు తుర్పాటి సంజీవ సాయి సతీమణి స్వప్న తెలంగాణ ఆంధ్రప్రదేశ్ భక్తులు అధిక సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోనున్నారు. తొర్రూర్ బేడ (బుడగ) జంగాలు మాట్లాడుతూ. తిరుపతమ్మ తల్లి ఆశీస్సులు అందరి మీద ఉండాలని ప్రతి సంవత్సరం ఈ యాత్రికి అధిక సంఖ్యలో భక్తులు రావాలని వారి యొక్క మనసుల కోరికలు తిరుపతమ్మ తల్లి తీర్చాలని కోరడం జరిగింది. తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం ప్రతి ఏటా ఈ యాత్రను ఘనంగా నిర్వహించుకుంటున్నామని భక్తులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నాగారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈవోగా వినయ్, ఎంఈవోగా అక్షిత్, హెచ్ఎంగా నైసీ మరియు వేక్షణ, రిషిక, అవంతిక, అక్షర, దీపిక, మధుప్రియ, మనీ, రఘు, అఖిల్, మింటు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నామవరపు లక్ష్మి ప్రియ, ఉపాధ్యాయులు యజ్ఞం అవినాష్, పొనకంటి పద్మ, ఎండి నజీమతో పాటు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సహకరించాలి

- తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 6:** తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందులచే ప్రతిజ్ఞ చేయించి, 10వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అన్ని వార్డులలో పనులు జరిగే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సోమ రజని రాజశేఖర్, కౌన్సిలర్లు తూర్పాటి రవి, మాడుగుల భవానిలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత, ముద్దసాని సురేష్, ధరావత్ పద్మ,చకిలేల అలివేణి, జాటోత్ భద్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ రెడ్డి,హరిప్రసాద్‌లపై ఆరోపణలు చేయడం సరికాదు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 6:** కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ లపై ఆరోపణలు చేయడం సరి కాదని మడిపల్లి, సోమారం సర్పంచ్ లు నలుగురి రామలింగం, కొమురవెల్లి లింగమూర్తి లు అన్నారు. శుక్రవారం మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రజా నాయకులు హరిప్రసాద్, కిషోర్ రెడ్డిలను విమర్శించే స్థాయి సోమేశ్వరరావుకు లేదని అన్నారు. కౌన్సిలర్ గా గెలవలేని వ్యక్తులు మా నాయకుల గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. సోమేశ్వరరావుకు కాంగ్రెస్ లో టికెట్ వచ్చే పరిస్థితి లేకుంటే హరి ప్రసాద్, కిషోర్ రెడ్డిలకు ఫోన్ చేసి తొర్రూరు మున్సిపాలిటీలో రేబల్ అభ్యర్థులను పెట్టాలని ఫోన్ చేసిన వ్యక్తులు నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దయాకర్ రావుతో కుమ్మక్కై టీఆర్ఎస్ నుండి పోటీ చేసేందుకు సిద్ధమయ్యాడని, అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు నమ్ముతున్నారని ఆరోపించారు. సోమేశ్వరరావు లాంటి వ్యక్తుల వల్ల కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిజమైన కార్యకర్తలు ఉంటేనే రాబోయే రోజుల్లో పార్టీ గెలుస్తుందన్నారు. మచ్చలేని మా నాయకులను విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, నాయకులు సహదేవ్, వేల్పుల రమేష్, వెంకట స్వామి, పుల్లయ్య, కొమరయ్య, మధు, ఉపేందర్ రెడ్డి, దాసరి నిర్మల, రేణుక, విద్యాసాగర్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు,

## పార్థివదేహానికి పూలమాల వేసిన ఉమ్మడి చిన్న కొర్వోల్ గ్రామాల సర్పంచులు , కునుసోతూ మంగమ్మ- శ్రీను - బానోత్ అనిత -బద్రు నాయక్





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్నకోర్పోల్ గ్రామంలో చింతల కమలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. పార్థివ మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని చిన్నకోర్పోల్ గ్రామ సర్పంచ్ అనిత– బద్రునాయక్ & చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతూ మంగమ్మ శ్రీను మరియు కొయ్యడ వీరయ్య , కొయ్యడ సుధాకర్ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం, చింతల అనిల్ కుమార్, గై సంపత్, కొండపల్లి వెంకట్ రెడ్డి, అన్న బోయిన రాజు, వెంకన్న, గుగులోతు శ్రీను, కొయ్యడ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తోపనపల్లి గ్రామ సర్పంచ్ చాగంటి మమతచే మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద మైరడ లీడర్, కాటన్ కనెక్ట్, పై మార్క్ డిపిసి కళ్యాణ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తనంతరం తోపనపల్లి గ్రామ సర్పంచ్ చాగంటి మమత తిరుమల్ ,వారిచే గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రావి, వేప మొక్కలు నాటించడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు పంట సాగు భూమి వద్ద గాని ఇంటి పెరట్లో గాని మొక్కలు నాటి చెట్లను పెంచాలని మహిళా రైతు సోదరి సోదరీమణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంపూర్ణ గారు జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాంకాల యాదగిరి, ఆగ్రోనోమిస్ట్ అనిల్ కుమార్ అగ్రనమిస్ట్ గౌతమి ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ బీసీ రమేష్ ఆశ వర్కర్లు రైతు సోదరి సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణను సన్మానించన రెబ్బాసు రాములు రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి గౌరవాధ్యక్షులు



**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్6:** రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ ను ఉపసర్పంచ్ మోటే. రమేష్ మరియు పాలకవర్గాన్ని రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బాసు. రాములు ఆధ్వర్యంలో సాల్వాలతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగినది అనంతరం మాట్లాడుతూ రామన్నపేట ఒకప్పుడు ఇబ్రహీంపట్నం నుంచి ఆలేరు వరకు నల్గొండ నుంచి శాలిగౌరారం వరకు సమితిగా ఉండేది అని 1952 నుంచి 2009 వరకు నియోజకవర్గ కేంద్రంగా ఉండేది అని అనంతరం నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గంలో కలవడం జరిగింది. రామన్నపేట ప్రత్యేక నియోజకవర్గం ఏర్పడాలని గత కొన్ని రోజులుగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఏర్పాటు చేసుకొని వివిధ రకాల కార్యక్రమాలు చేస్తూ అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి రామన్నపేట నియోజకవర్గ ఏర్పడాలనేసి వారికి వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుంది అని అందులో భాగంగా రామన్నపేట మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించడం జరిగిందని రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ ఉపసర్పంచ్ మోటే. రమేష్ మరియు పాలకవర్గాన్ని సన్మానిస్తూ రామన్నపేట నియోజకవర్గ సాధన సమితికి మద్దతు ఇవ్వాలని తెలపడం జరిగిందిఅనంతరం సర్పంచ్ గరిక సత్యనారాయణ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బసు .రాముల ను సన్మానించడం జరిగినది.నియోజకవర్గ సాధన సమితి నాయకులు గడ్డం యాదగిరి బండెల అశోక్ ఎండి ఇమామ్ సాబ్ నకిరేకంటి నరేష్ పెండెం రవీందర్ పాల్గొన్నారు

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్6:** రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన ఆవుల భగవంతు కుమార్తె వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో జరగగా అట్టివివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల నరేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం సతీష్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ వార్డు మెంబర్ చిన్నపాక రమేష్ ఆవుల లక్ష్మీనారాయణ సల్ల శ్రీనివాస్ ఆవుల సత్తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది





## నూతన వధువరులను ఆశీర్వదించిన చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 6:** వరంగల్ జిల్లానెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామంలో బానోతు హరిచంద్రు– కమల ల ఏకైక కుమార్తె దివ్య– విశాల్ నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరువు ముందరి తండ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ – శ్రీను & ఉప సర్పంచ్ మూడు మంగమ్మ –రాజేందర్ మరియు బోడ బద్రు, బానోతు మోహన్, రామలింగయ్య, చింతల అశోక్ , నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ రైతులకు నైపుణ్యత పెంపు శిక్షణ కార్యక్రమం

- నెక్కొండ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 6:** వరంగల్ జిల్లా రైతు వేదిక నెక్కొండలో, నర్సంపేట నియోజకవర్గ స్థాయిలో, వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా రైతులకు రోటవేటర్లు , స్ప్రేయర్లు , వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాలు, 11 చాళ్ల నాగళ్ళు మొదలైన 86 వివిధ పరికరాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నర్సంపేట పాలాయి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నెక్కొండ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ గ్రామ సర్పంచ్ హరి ప్రసాద్ పంపిణీ చేశారు. అలాగే, "వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ" (ఆత్మ) లో భాగంగా, "వ్యవసాయంలో రైతులకు సామర్థ్యం, నైపుణ్యత పెంపు మరియు మద్దతు సేవలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం", రైతు వేదిక నెక్కొండలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథి పాలయి శ్రీనివాస్ మాట్లాడుతూ, "గత ప్రభుత్వం, ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీ పైన రైతులకు అందించడం నిలిపివేసింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, వ్యవసాయ యంత్ర పరికరాల సబ్సిడీ పథకాన్ని పునరుద్ధరించింది. దానిలో భాగంగా ఈరోజు 16.5 లక్షల రూపాయల లబ్ధికి సంబంధించిన 86 మంది రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీ పైన అందించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, మొత్తం నియోజకవర్గ రైతులకు గాను 95 లక్షల రూపాయల విలువగల సబ్సిడీ యంత్ర పరికరాలను ప్రభుత్వం కేటాయించింది.గౌరవ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి,ప్రభుత్వం అన్ని విధాల నియోజకవర్గ రైతులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తుంది. "ఆత్మ" పథకం తరఫున రైతులకు అందించేటటువంటి సరికొత్త సాంకేతిక విధానాలను, రైతులు అవగాహన చేసుకుని వ్యవసాయంలో సత్ఫలితాలు, లాభాలు పొందాలి." అని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నెక్కొండ, రావుల హరీష్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ," రైతుకు సంబంధించిన ప్రతి అంశంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రాముఖ్యతనిస్తుంది. సబ్సిడీ ద్వారా పొందిన యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగ పరచుకోవాలి ."ఆత్మ" తరఫున వ్యవసాయ శాఖ రైతులకు నిర్వహించే వివిధ రకాల శిక్షణ, సందర్శన కార్యక్రమాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి"అని అన్నారు."ఆత్మ"వరంగల్ జిల్లా,ప్రాజెక్ట్ డైరెక్టర్, విజయనిర్మల రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,"ఎగుమతికి అనువైనటువంటి వరిలో సన్న రకాలను, వచ్చే వానకాలం నుండి రైతులు ప్రత్యేకంగా దృష్టి సారించి సాగు చేయాలని, వ్యవసాయమే కాకుండా అనుబంధ రంగాలైన వివిధ రంగాల్లో కూడా "ఆత్మ"శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యం పెంచుకొని, విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేసి అధిక లాభాలను అర్జించాలని, కూలీల కొరత ఉన్న నేపథ్యంలో, అధునాతన వ్యవసాయ యంత్ర పరికరాల ద్వారా కూలీల కొరతను అధిగమించి వ్యవసాయంలో విజయాలు సాధించాలి."అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, నర్సంపేట దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు నెక్కొండ, ఖానాపూర్, నర్సంపేట నియోజకవర్గ 6 మండలాల యంత్ర పరికర లబ్ధిదారులు, "ఆత్మ" నియోజకవర్గ కమిటీ సభ్యులు, నెక్కొండ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, నెక్కొండ మండల వివిధ గ్రామాల సర్పంచులు, నెక్కొండ మండల రైతులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులు బక్కి అశోక్‌ని పరామర్శించిన జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ అన్న కి ఈ మధ్యకాలంలో ప్రమాదవశాత్తు కాలికి గాయమైన అందువలన వరంగల్ డిస్ట్రిక్ట్ అధ్యక్షురాలు శ్రీ కర్నాటి పార్వతమ్మ, జిల్లా జనరల్ సెక్రెటరీ తూటి పావని, మండల అధ్యక్షులు తాటిపర్తి నాగేంద్రమ్మ, భక్కికవిత- అశోక్ దగ్గరకు వెళ్లి పరామర్శించడం జరిగింది.

## పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతూ మంగమ్మ- శ్రీను





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్నకోర్పోల్ గ్రామంలోని పంతుల్ తండాలో బానోతు బాలు అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని చిన్నకోర్పోల్ గ్రామ సర్పంచ్ అనిత-బద్రునాయక్ & చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతూ మంగమ్మ శ్రీను మరియు మూడు హరిలాల్ ,అజ్మీర్ హుస్సేన్, బోడ బిక్కు , శ్రీను, భానోతు మోహన్ సన్నాఫ్ రాములు , బోడ బద్రు బానోతు సురేష్, బానోతు మోహన్ సన్నాఫ్ సామ్య తదితరులు నివాళులర్పించారు.

## పద్మ కుటుంబాన్ని పరామర్శించిన వివేక్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 6:** పులి పద్మ కుటుంబాన్ని డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ పరామర్శించారు.మహబూబాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్ పులి పద్మ భర్త పులి హనుమంతు బాబు ఇటీవల మృతి చెందగా శుక్రవారం డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ రంగశాయి పేటలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన పులి హనుమంతు బాబు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని కోరుతూ, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు."పులి హనుమంతు బాబు మరణం బాధాకరం. వారి కుటుంబానికి ఈ లోటు తీరనిది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి వెంట డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, బి ఎస్ ఎన్ ఎల్ శ్రీను,కోశాధికారి గూగులోతు సూర్య ప్రకాష్,జిల్లా ఇంచార్జి శ్రీకాంత్,డాక్టర్ వివేక్ పిఆర్ఓ శివవర్మ, మల్లం వంశీ కృష్ణ,రమేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రామన్నగూడెంలో ఘనంగా మహిళా సంఘ భవన శంకుస్థాపన

- మహిళల అభ్యున్నతికి, వారు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘ భవనం వేదికగా నిలుస్తుంది: సర్పంచ్ కునుసోత్ యాకూబ్ నాయక్



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 6:** గ్రామ మహిళల అభివృద్ధి కోసం నిర్మించబడుతున్న మహిళా సంఘ భవనానికి గ్రామ సర్పంచ్ భూమి పూజ నిర్వహించారు. మండలంలోని రామన్నగూడెం గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతోంది. పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు, గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వెనుక ఉన్న స్థలంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి అత్యంత వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కునుసోత్ యాకూబ్ నాయక్ కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. మహిళల అభ్యున్నతికి, వారు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘ భవనం ఒక వేదికగా నిలుస్తుంది అని రామన్నగూడెం సర్పంచ్ కునుసోత్ యాకూబ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని , ఈ భవనం నిర్మాణం పూర్తయిన తరువాత మహిళలు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు. స్థానిక వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళా సంఘ C A లు ,మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొడకండ్ల మండలాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతాం: సురేష్ నాయక్



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 6 :** గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడినటువంటి కొడకండ్ల మండలాన్ని పాలకుర్తిఎమ్మెల్యే మామిడాలయశస్విని రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి అగ్రస్థానంలో నిలుపుతామని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాలయశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరాజేందర్ రెడ్డిగారి ఆదేశానుసారం మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ ఏర్పాటు , పెద్దబాయి తండ గ్రామపంచాయతీలో మూడు లక్షలతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్. రామన్నగూడెం గ్రామపంచాయతీలో పది లక్షలతో గ్రామైక్య సంఘా భవనానికి శంకుస్థాపన. మొండ్రాయి ఉన్నత పాఠశాలలో 10 లక్షలతో కాంపౌండ్ వాల్,రేగుల తండా లో పది లక్షలతో నూతన గ్రామైక్య సంఘా భవన ఏర్పాటు. కడగుట్ట తండలో 10 లక్షలతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ , బోడోని కుంట తండాలో 9.5 లక్షలతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ , కొడకండ్ల మండల కేంద్రంలో పది లక్షలతో గ్రామైక్య సంఘా భవన నిర్మాణం, 10 లక్షలతో ఎన్, హెచ్ ,సి ,సెంటర్ నిర్మాణం , 30 లక్షలతో V.O గోదాము నిర్మాణాలకు ఆయా గ్రామాల సర్పంచులు శంకుస్థాపనలు చేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు ,ఏఎంసీ డైరెక్టర్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్స్ ,మాజీ సర్పంచ్ ,మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు ,యువజన నాయకులు, మహిళలు మహిళా సంఘాల అధ్యక్షులు ఐకెపి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఛార్జ్ తీసుకున్న ప్రగతి శ్రీపాల్ రెడ్డి





**మరిపెడ మార్చి 06(తొలి అక్షరం):** మరిపెడ మున్సిపాలిటీ చైర్పర్సన్ గా వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.మరిపెడ మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా పూలదండలు,బొకేలతో స్వాగతం పలికారు.వైస్ చైర్మన్ గా కాలం సునీత రవీందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని,గతంలో వార్డ్ కౌన్సిలర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనుభవం ఎంతో ఉందన్నారు.మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి చెందడానికి ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలో ముందుగానే తెలిసిన నాయకురాలిగా అనుభవం ఉందన్నారు.నమ్మి ఓటేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వార్డులోని కౌన్సిలర్ అందరిని ఏకం చేసి ప్రతి వార్డును అభివృద్ధి చేస్తానన్నారు.వార్డ్ కౌన్సిలర్ గా బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో మరిపెడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్ మండల నాయకులు అబ్బల్ ,రాంపురం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవి ,కాంగ్రెస్ నాయకులు అలావల ఉపేందర్ ప్రజాపతి,గంధసిరి బిక్షపతి, కారంపొడి ఉపేందర్,వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలవండి.. కలెక్టర్ స్నేహ శబరీష్‌కు ప్రజాసంఘాల విన్నపం

**ఉపాధి కూలీల కష్టాలు తీర్చాలి.. ప్రభుత్వ భూములను కాపాడాలి**

**కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయ కార్మిక సంఘం నేతలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 5:** జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం, వివిధ ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం, జిల్లాలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. **కూలీల కడుపు నింపేలా ఉపాధి పనులు** ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ.. జిల్లాలోని వ్యవసాయ కార్మికుల జీవనాధారమైన ఉపాధి హామీ పనులను గతంలో మాదిరిగానే నిరంతరాయంగా కొనసాగించాలని కోరారు. వేసవి దృష్ట్యా కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలి**ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యం** జిల్లాలోని విలువైన ప్రభుత్వ భూములను అక్రమార్కుల బారి నుంచి కాపాడాలని, భూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని నాయకులు కోరారు. దళితుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి నిరుపేదకూ అందేలా చూడాలని కలెక్టర్‌కు విన్నవించారు.**భరోసా ఇచ్చిన కలెక్టర్** నాయకులు విన్నవించిన సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జిల్లా నాయకులు దుడ్డేల రామ్మూర్తి, చిపిరి యాకయ్య, పులిపాక నాగరాజు, బొల్లం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


# గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికుల 'పస్తులు'..
# సర్కారు ఆదేశాలన్నా సర్పంచుల బేఖాతరు!

**నిధులున్నా అందని వేతనాలు.. సొంత బిల్లుల చెల్లింపులకే అధికారుల ఆసక్తి.**

**కార్మికుల కడుపు కొడుతున్న పంచాయతీ పాలకవర్గాలు, కార్యదర్శులు.**

**తక్షణమే జీతాలు చెల్లించకుంటే పనులు బహిష్కరిస్తామని కార్మికుల హెచ్చరిక.**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 5:** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో రాత్రింబగళ్లు శ్రమిస్తూ పారిశుద్ధ్యాన్ని కాపాడుతున్న మల్టీ పర్పస్ వర్కర్ల (ఎంపీడబ్ల్యూ ) పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పంచాయతీ నిధుల నుండే కార్మికులకు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో సర్పంచులు, కార్యదర్శులు ఆ ఊసే ఎత్తడం లేదు. ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా, అమలు చేయడంలో మాత్రం అధికారులు 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తుండటంపై కార్మికుల నుండి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. **స్వప్రయోజనాలకే పెద్దపీట:** పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికుల వేతనాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిబంధనలు చెబుతున్నా, వాటిని తుంగలో తొక్కారు. గతంలో సర్పంచులు చేసిన పనుల బిల్లులు తీసుకోవడానికి, సెక్రటరీలు ఖర్చు పెట్టిన డబ్బులు వెనక్కి తీసుకోవడానికి చూపిస్తున్న ఉత్సాహం, కార్మికుల పొట్ట నింపడంలో చూపడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. "మాకు పెళ్ళాం పిల్లలు లేరా? మాకు ఆకలి ఉండదా? వెట్టి చాకిరి చేయించుకుంటూ జీతాల దగ్గరకు



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE COMMISSIONER OF PANCHAYAT RAJ AND RURAL EMPLOYMENT, ANAND NAGAR COLONY, KHAIRATABAD, HYDERABAD

Memo. No. CPRRE-D2/GPET/1/2026-D-Section. Dated: 02/03/2026

Sub:- CPR&RE – GP Esst – Multi-Purpose workers working in Gram Panchayats – Payment of wages to the Multi-Purpose workers from the funds of Gram Panchayats including grants – Instruction issued – Reg.

Ref:- 1. G.O.Ms.No.51, PR&RD (PTS.V) Department, Dated.14.10.2019.
2. G.O.Ms.No.39, FINANCE (HRM.VII) DEPARTMENT Dated: 1stMay, 2023.

***

The immediate attention of all the District Panchayat Officers in the state is invited to the references cited. It is informed that, Vide reference 1st cited, Multi-Purpose workers were appointed @ 1 worker for each 500 population in the Gram Panchayats with a minimum (02) workers for each Gram Panchayat.

It is further informed that, as per the said G.O the salaries component of the Multi-Purpose workers shall be met from the funds of the Gram Panchayats including grants if any released by the Government.

It is further informed that, vide reference 2nd cited the wages of the Multi-Purpose workers have been increased to 9,500/- from 8,500/-. In the said G.O it is clarified that the additional expenditure shall be met from the budget of the respective Gram Panchayats. The State Government has released State Finance Commission grants towards payment of Multi-Purpose workers wages till November-2025.

It is further informed that, now the elections to 12,702 Gram Panchayats have been completed and the Government of India has released 2023-24 & 2024-25 installments of the 15th Finance Commission grants.

Therefore all the District Panchayat Officers in the state are hereby directed to pay the wages of the Multi-Purpose workers from the funds of Gram Panchayats including grants like SFC, 15th FC & Own Sources.

Sd/- D.Divya, I.A.S.,
Commissioner, PR&RE (FAC)

//Attested//
Special Officer (Pts)

వచ్చేసరికి నిర్లక్ష్యం చేయడం ఏంటి?" అని కార్మికులు ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు. **సమ్మె బాటలో కార్మికులు:** ప్రభుత్వ ఆదేశాలు అమలు కాకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు నిరసన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో పారిశుద్ధ్య పనులను పూర్తిగా నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల గ్రామాలు అపరిశుభ్రంగా మారితే దానికి పూర్తి బాధ్యత పంచాయతీ పాలకవర్గమే వహించాల్సి ఉంటుందని వారు స్పష్టం చేస్తున్నారు. **అధికారుల స్పందన కోరుతూ:** జిల్లా కలెక్టర్లు, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి, నిధుల వినియోగంపై తనిఖీలు చేపట్టాలని కార్మికులు కోరుతున్నారు.

వేతనాల కోసం కేటాయించిన నిధులు ఇతర పనులకు మళ్లించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. **వెంటనే జీతాలు ఇవ్వాలి లేకపోతే పనులు బంద్: బొల్లం ఎల్లయ్య** గ్రామపంచాయతీ నిధుల నుంచి ఎంపీడబ్ల్యూ వర్కర్లకు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అమలు కావడం లేదని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు పాత పనుల బిల్లులు తీసుకుంటూ కార్మికుల జీతాలపై నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. కార్మికులకు కూడా కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పనులు నిలిపివేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మికులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.



# రైతుభరోసా ఎక్కడ...?
# హామీలకు హామీ మాత్రమేనా..?

**రైతుల ఖాతాల్లో నిధులు ఎప్పుడు...?**

**ఇచ్చిన మాటలు నెరవేర్చాలని బీఆర్ఎస్ మహబూబాద్ జిల్లా సీనియర్ నాయకులు మునిగంటి కుమార్ డిమాండ్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి మార్చి 5:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్న నాగారం గ్రామానికి చెందిన మహబూబాద్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మునిగంటి కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. రైతులకు ప్రకటించిన రైతు భరోసా నిధులు ఇప్పటికీ ఖాతాల్లో జమ కాలేదని, రైతులను ఇంకా ఎన్ని రోజులు మాయమాటలతో మోసం చేస్తారని ప్రశ్నించారు. రైతులకు ప్రకటించిన రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తిగా ఎప్పుడు అమలు చేస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రకటించిన పెన్షన్ల రెట్టింపు, మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం వంటి హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని ఆయన కోరారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల నగదు పెంపు, తులం బంగారం ఇవ్వాలని చెప్పిన హామీలు కూడా అమలు కాలేదని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి, ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ కాలం గడపడం సరికాదని అన్నారు. ఎన్నికల సమయంలో వందలాది హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. ప్రజల తరపున కోరుతూ, కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తగిన నిధులు కేటాయించి రైతులకు మరియు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మునిగంటి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 6 :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులతో కలిసి తాహశీల్దార్ కార్యాలయం ఎదుట గల మహేబుబీయా మసీదులో లి"దావత్–ఏ–ఇఫ్తార్" కార్యక్రమాన్ని డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ మత గురువులు, మత పెద్దలు, ముస్లిం సోదరులు, యువకులు కలిసి ఇఫ్తార్ అరవించారు. ఇఫ్తార్ విందులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఫరీద్, కౌన్సిలర్ జాకీర్, ఖలీల్, ముస్లిం మత పెద్దలు, ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గూగులోతు భీమా నాయక్, డి ఎస్ ఎఫ్ ఐరాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్, రాష్ట్ర కోశాధికారి గూగులోతు సూర్య ప్రకాష్, జిల్లా ఇంచార్జి శ్రీకాంత్, శివ వర్మ, రమేష్, మల్లం వంశీ కృష్ణ, దేవేందర్, మంగిలాల్ నాయక్, చంద్రశేఖర్, సంతోష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




# స్నేహానికి పట్టాభిషేకం.. రాజ్యసభ బరిలో 'వేమన్న'

**రేవంత్ రెడ్డి నమ్మకానికి ప్రాణం.. దశాబ్దాల అనుబంధానికి దక్కిన గౌరవం**

**హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం మండల శ్రేణులు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 5:** రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ మనుషుల మధ్య ఉండే నమ్మకం, ప్రాణప్రదమైన స్నేహం ఎప్పటికీ విడదీయలేనిది. దానికి సజీవ సాక్ష్యమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వేం నరేందర్ రెడ్డిల అనుబంధం. తెలంగాణ రాజకీయ యవనికపై వీరిద్దరి ప్రయాణం ఒక అద్భుత కావ్యం. కష్టాల్లో తోడుగా, కన్నీళ్లలో నీడగా, ప్రతి అడుగులోనూ ఒకరికొకరు వెన్నుదన్నుగా నిలుస్తూ "స్నేహమంటే ఇదేరా" అని చాటిచెప్పిన ఈ అరుదైన బంధానికి నేడు సమున్నత గౌరవం దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రాణస్నేహితుడు, రాజకీయ సహచరుడు వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం ద్వారా స్నేహానికి పట్టాభిషేకం చేశారు. **నామినేషన్ వేళ..సొంతగడ్డ ఆత్మీయతల వేడుక:** తెలంగాణ శాసనసభలో రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భం ఒక పండుగలా సాగింది. ఎన్నో ఏళ్లుగా విడదీయలేని బంధాన్ని



కొనసాగిస్తున్న కేసముద్రం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు తమ అభిమాన నాయకుడిని అభినందించేందుకు భారీగా తరలివచ్చారు. ముఖ్యంగా కేసముద్రం మండలానికి చెందిన నాయకుడు సమ్మిగౌడ్, వేం నరేందర్ రెడ్డిని కలిసి భారత రాజ్యాంగ ప్రతిని అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "వేమన్న రాజ్యాంగబద్ధమైన పదవిలోకి వెళ్లడం మా ప్రాంతానికే గర్వకారణం. పదవులు మనుషులను వెతుక్కుంటూ



వస్తాయి అనడానికి నరేందర్ రెడ్డి ఒక ఉదాహరణ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల ఆయన చూపిన అచంచల విశ్వాసానికి, విధేయతకు దక్కిన ప్రతిఫలం ఇది. స్నేహం కోసం ప్రాణమిచ్చే వ్యక్తులు అరుదుగా ఉంటారు, అలాంటి వారిలో వేమన్న ఒకరు. దేశ అత్యున్నత సభలో ఆయన గళం వినిపించడం తెలంగాణకే గౌరవం" అని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టాల్లో ఉన్నప్పుడు నరేందర్ రెడ్డి ఎలాగైతే వెన్నంటి నిలిచారో, నేడు ముఖ్యమంత్రిగా తన స్నేహితుడికి తగిన గౌరవం ఇచ్చి రాజకీయాల్లో కొత్త చరిత్రను లిఖించారని కేసముద్రం మండల శ్రేణులు కొనియాడుతున్నాయి. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చూడాలి :మంత్రి పొంగులేటి

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 06:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సంయుక్త కలెక్టరేట్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా




"ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను తీర్చాలని, అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మారుమూల



గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరత ఉండకుండా చూడాలని సూచించారు. ఉపయోగంలో లేని వైద్య పరికరాలను తొలగించి, అవసరమైన పరికరాలకు తగిన సిబ్బందిని నియమించి వాటిని సమర్థంగా వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు.

పాఠశాలలవాహనాలు ఫిట్ నెస్ లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జిపిఆర్ఎస్ ద్వారా పాఠశాల వాహనాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఉందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి, ఎక్కడైనా నిధులు మంజూరు సమస్య ఉంటే నివేదికలు పంపాలని తెలిపారు. ప్రతి హాస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించి తనిఖీలు చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని తెలిపారు. మార్చి నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రౌండ్ కాని ఇండ్లు లబ్ధిదారుల నుండి అంగీకారాన్ని తీసుకుని రద్దు చేయాలని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి సమాచారం వారి సెల్‌ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్‌లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేగుల తండాలో మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 6 :** పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రేగుల తండాలో నూతన మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రేగుల తండా ఉపసర్పంచ్ గుగులోత్ సోమన్న నాయక్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ బిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ మహిళలు ఆర్థికంగా మరియు సామాజికంగా ముందుకు రావడానికి ఇలాంటి భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఉపసర్పంచ్ గుగులోత్ సోమన్న నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేస్తే మరిన్ని మంచి పనులు చేయగలమని, మహిళా సంఘాల బలోపేతానికి ఎప్పుడూ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళితరత్న అందే యాకయ్య, పాలకుర్తి నియోజకవర్గ యూత్ నాయకులు ప్రవీణ్ నాయక్, కొడకండ్ల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య శీను నాయక్, మండల ముఖ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పంచయతీ కార్యదర్శి, మహిళా సంఘాల జూూ లు , మహిళా సంఘ లీడర్లు, మహిళా సంఘ సభ్యులు ,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రేగుల తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి నాయక్ ఉపాధ్యక్షుడు మురళి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులపై ప్రొ.ట్యాక్స్‌కు ఏఐఎమ్ఎస్‌సి తీవ్ర ఆందోళన

**● ప్రొ.ట్యాక్స్ భారంతో ఉపాధ్యాయుల జీవనోపాధి సంక్షోభం - ఏఐఎమ్ఎస్ సి హెచ్చరిక**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి06:** ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులపై ప్రొఫెషనల్ ట్యాక్స్ విధించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ఆల్ ఇండియా మైనారిటీ స్టూడెంట్స్ కౌన్సిల్ (ఏఐఎమ్ఎస్ సి) తీవ్రంగా ఖండించింది. తక్కువ వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులపై అదనపు పన్ను భారం వేయడం అన్యాయమని, ఇది వారి జీవనోపాధిని సంక్షోభంలోకి నెట్టుతుందని ఏఐఎమ్ఎస్ సి ఆరోపించింది. ఈ చర్య ప్రైవేట్ పాఠశాలల్లో ఉద్యోగాలను తగ్గించి, వేలాది మందిని రోడ్డుకు దించే ప్రమాదకరమైనదని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వాపోవాలని ఏఐఎమ్ఎస్ సి డిమాండ్ చేసింది. లేకపోతే దేశవ్యాప్త పెన్ డౌన్ ఉద్యమాలు, నిరసనలతో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించింది. ఎం.డి. ఖాజా హుస్సేన్, ఫౌండర్,ఏఐఎమ్ఎస్‌సి

# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు





### ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'పై అవగాహన సదస్సు

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి06:** ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పి. మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన అంశాలపై చర్చించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వాటి అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... 99 రోజుల కార్యక్రమంలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రజల వద్దకే వెళ్తారని తెలిపారు. రేషన్ కార్డులు, ఇళ్లు లేని నిరుపేదలకు ఇండ్ల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. హౌసింగ్ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామపంచాయతీల్లో నీటి కొరత లేకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్‌తో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచి నీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలి

**● పబ్లిక్ హెల్త్, రోడ్డు మరియు భవనాల శాఖ, భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి06:** వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎక్కడైనా సరే పైప్ లైన్ లీకేజి జరిగితే తక్షణమే స్పందించి లైకేజీలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. అమృత్ స్కీమ్ లో భాగంగా చేపడుతున్న ట్యాంక్ ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని కోరారు. అదేవిధంగా మిగిలిన పైప్ లైన్ కనెక్షన్ తో పాటు ట్యాప్ కనెక్షన్లు కూడా త్వరగా ఇవ్వాలని కోరారు. షాద్ నగర్ పట్టణంలో పైప్ లైన్ తవ్వకాలు,కేబుల్ లైన్ తవ్వకాలు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, అనుమతులతో జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కవిత,రోడ్డు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సందీప్,అబ్దుల్ బారి,అన్ని మండలాల మిషన్ భగీరథ గ్రిడ్,ఇంట్రా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మున్సిపల్ డిఇ నరేష్,పబ్లిక్ హెల్త్ డిఇ సాజిద్ ,ఇలియాస్ పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణను కలుసుకున్న సిఐ సీతారాం



**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి06:** షాద్ నగర్ పట్టణ నూతన ఇన్స్పెక్టర్ గా విధుల్లో చేరిన కే.సీతారాం శుక్రవారం స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) లక్ష్మీనారాయణను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఏసీపి కార్యాలయంలో అధికారి లక్ష్మీనారాయణ ను కలుసుకొని శాలువాతో సన్మానించారు. అనంతరం ఒక పూల మొక్కను బహుకరించారు.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి...ఏఐఎస్ఎఫ్ డిమాండ్

### మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.

### ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి06:** రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చకుండా, నిబంధనను అతిక్రమించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఫరూఖ్‌నగర్ మండల సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మండల విద్యాధికారికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ.. మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, పాఠశాల ప్రాంగణాల్లోనే బుక్స్, యూనిఫార్మ్ విక్రయిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా వేధిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం వీటి అమ్మకాలను నిషేధించినా, ఫరూఖ్‌నగర్ మండలంలో తనిఖీలు లేకపోవడం వల్లే యాజమాన్యాలు రెచ్చిపోతున్నాయని ఆరోపించారు. **ఏఐఎస్ఎఫ్ ప్రధాన డిమాండ్లు:** పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫార్మ్ విక్రయాలను తక్షణమే నిలిపివేయాలి. అనుమతి లేకుండా అడ్డగోలుగా పెంచిన ఫీజులను నియంత్రించాలి. నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి. విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టాలి. ఫీజుల నియంత్రణపై అధికారులు కఠినంగా వ్యవహరించకపోతే, విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల లక్ష్యం

**● షాద్‌నగర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ● 99 రోజుల కార్యాచరణ ప్రారంభం ● కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి**






**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి06:** పట్టణ అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమం షాద్ నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే విల్లుపల్లి శంకర్ ప్రారంభించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.డి.ఎం.ఏ డైరెక్టర్ మమత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ పాల్గొన్నారు. షాద్ నగర్ పురపాలక సంఘం సమావేశాన్ని నిర్వహించగా పలువురు కౌన్సిలర్లు, అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి చర్యలపై చర్చించడంతో పాటు, వచ్చే 99 రోజుల్లో అమలు చేయనున్న పనులపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు.

# అర్షదీప్‌ను ఆటపట్టించిన అభిషేక్



ముంబయి వాంఖడే వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో భారత్ విజయం సాధించిన ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. మార్చి 08న నరేంద్రమోదీ స్టేడియంలో టైటిల్ ఫైట్‌లో న్యూజిలాండ్‌ను ఢీ కొట్టనుంది. అయితే ఫైనల్ మ్యాచ్ కోసం భారత క్రికెట్ జట్టు ముంబయి నుంచి అహ్మదాబాద్‌కు బయల్దేరింది. ఈ జర్నీలో టీమ్‌ఇండియా ఆటగాళ్లు అభిషేక్ శర్మ- అర్షదీప్ సింగ్ మధ్య సరదా సంభాషణ జరిగింది. దీనికి సంబంధించిన వీడియో నవ్వులు పూయిస్తుంది. సెమీఫైనల్‌లో అర్షదీప్ అంచనాలకు తగ్గట్టుగా రాణించలేదు. అతడి నాలుగు ఓవర్ల కోటాలో 51 పరుగులిచ్చి ఒకే ఒక వికెట తీశాడు. అంటే 12.80 ఎకనమీతో బౌలింగ్ చేశాడు. ఈ క్రమంలోనే అతడు మొత్తం 5 వైడ్ బాల్స్ వేశాడు. అయితే బౌలింగ్‌లో వైడ్లు వేయడంపై అభిషేక్ సరదాగా అర్షదీప్‌ను ఆటపట్టించాడు. అర్షదీప్ బౌలింగ్ చేస్తుంటే, జట్టులో ఇద్దరు వికెట్ కీపర్లు ఉండాలని అన్నాడు. టీమ్ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో అభిషేక్‌ను అర్షదీప్ ఏదో అన్నాడు. దానికి బదులిస్తూ అభిషేక్, 'అర్షదీప్ నువ్వు బౌలింగ్ చేస్తుంటే మనకు ఇద్దరు వికెట్ కీపర్లు కావాలి. ఒకరు స్టంప్స్‌కు స్ట్రయిట్‌లో ఉండాలి, ఇంకొకరు వైడ్ వద్ద కూడా కావాలి' అని నవ్వుతూ అన్నాడు. దీనికి అర్షదీప్ 'సంజు భాయ్, మనకు ఇద్దరు వికెట్ కీపర్లు కావాలా సరే ఏం ఫర్వాలేదు లే, మన జట్టులో ఇద్దరు కీపర్లు ఉన్నారు' అంటూ ఇషాన్ కిషన్‌ను చూపిస్తూ రిప్లై ఇచ్చాడు. దీనిని అర్షదీప్ తన సోషల్ మీడియా అకౌంట్ స్నాప్‌చాట్ స్టోరీలో పోస్ట్ చేయడంతో ఇది వైరల్ అయ్యింది. అయితే ఈ వరల్డ్‌కప్‌లో నిజంగానే అర్షదీప్ బౌలింగ్ ఆశించిన స్థాయిలో లేదు. సెమీస్ కంటే ముందు వెస్టిండీస్‌తో ఆడిన సూపర్ 8 మ్యాచ్‌లోనూ అతడి బౌలింగ్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. ఆ మ్యాచ్‌లో 4 ఓవర్లు బౌలింగ్ చేయగా, 43 పరుగులు ఇచ్చాడు. ఇందులో ఒక్క వికెట్ కూడా లేదు. అలాగే అతడు సంధించిన బంతుల్లో 7 వైడ్‌గా వెళ్లడం గమనార్హం. ఈ లెక్కన అర్షదీప్ ఆడిన చివరి రెండు మ్యాచ్‌ల్లోనే మొత్తం 12 వైడ్ బాల్స్ వేశాడన్నమాట! కాగా, ప్రస్తుత వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో అర్షదీప్ ఏడు మ్యాచ్‌ల్లో 9 వికెట్లు పడగొట్టాడు.



# చరిత్ర సృష్టించిన సంజూ శాంసన్..

టీమిండియా విధ్వంసకర ఓపెనర్ సంజూ శాంసన్ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో రోహిత్ శర్మ రికార్డ్‌ను అధిగమించాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో ఇప్పటి వరకు 4 మ్యాచ్‌లు మాత్రమే ఆడిన సంజూ శాంసన్.. 16 సిక్స్‌లు బాదాడు. తద్వారా రోహిత్ శర్మ పేరిట ఉన్న 15 సిక్స్‌ల రికార్డును అధిగమించాడు. ఇంగ్లండ్‌తో గురువారం వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ 7 సిక్స్‌లు కొట్టడం ద్వారా ఈ ఘనతను అందుకున్నాడు. లీగ్ దశలో నమీబియాతో ఒక మ్యాచ్ ఆడిన సంజూ శాంసన్.. సూపర్-8లో జింబాబ్వే, వెస్టిండీస్‌పై బరిలోకి దిగాడు. నమీబియాతో మ్యాచ్‌లో మూడు సిక్స్‌లు బాదిన సంజూ.. జింబాబ్వేతో రెండు, వెస్టిండీస్‌పై నాలుగు సిక్స్‌లు కొట్టాడు. రోహిత్ శర్మ 2024 టీ20 ప్రపంచకప్‌లో 15 సిక్స్‌లు బాది ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా.. సంజూ శాంసన్ అధిగమించాడు. సింగిల్ ఎడిషన్ టీ20 ప్రపంచకప్‌లో సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్ల జాబితాలో సంజూ శాంసన్(16) తర్వాత శివమ్ దూబే(15), రోహిత్ శర్మ(15), ఇషాన్ కిషన్(14), హార్దిక్ పాండ్యా(14), యువరాజ్ సింగ్ ఉన్నారు. ఇందులో రోహిత్(2026), యువరాజ్ సింగ్(2007) మినహా మిగతా బ్యాటర్లంతా ఈ ఎడిషన్‌లో సిక్స్‌లు బాదడం గమనార్హం. ఓవరాల్‌గా ఈ జాబితాలో ఫిన్ అలెన్ 20 సిక్సర్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. షిమ్రాన్ హెట్‌మైర్(19), ఫర్హాన్(18), నికోలస్ పూరన్(17) సంజూ శాంసన్ కంటే ముందున్నారు. న్యూజిలాండ్‌తో జరిగే ఫైనల్లో సంజూ తన జోరు కొనసాగిస్తే.. ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలవనున్నాడు. ఈ ఎడిషన్‌లో నాలుగు మ్యాచ్‌లే ఆడిన సంజూ రెండు హాఫ్ సెంచరీలతో 232 పరుగులు చేశాడు. పేలవ ఫామ్‌తో తుది జట్టులో చోటు కోల్పోయిన సంజూ.. లెఫ్ట్ రైట్ కాంబినేషన్‌లో భాగంగా అవకాశం అందుకొని ఆకాశమే హద్దుగా చెలరేగాడు.

# 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'కి భారత్ నుంచి 'ఒకే ఒక్కడు'

2026 ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ క్లైమాక్స్‌కు చేరుకుంది. మార్చి 08న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టైటిల్ ఫైట్‌లో భారత్ - న్యూజిలాండ్ తలపడనున్నాయి. అయితే ఐసీసీ నిర్వహించే ప్రతీ టోర్నమెంట్‌లో అత్యుత్తమంగా ప్రదర్శన కనబర్చిన ఆటగాడికి నిర్వాహకులు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు ఇస్తుంటారు. ఈ క్రమంలో ప్రస్తుత టోర్నీలోనూ ఆయా జట్ల నుంచి పలువురు ప్లేయర్లు అత్యుత్తమ ఆటతీరు కనబర్చారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా ఆయా విభాగాల్లో అద్భుతంగా ఆడి తమతమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించారు. మరికొందరైతే ఏకంగా వరల్డ్ రికార్డులు క్రియేట్ చేశారు. అయితే టోర్నీ ముగింపు దశకు చేరుకోవడంతో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డుకు ఐసీసీ నామినీల పేర్లను రివీల్ చేసింది. మొత్తం 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో ఎనిమిది మంది పేర్లను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డుకు ఐసీసీ పరిశీలిస్తుంది. ఈ మేరకు షార్ట్‌లిస్ట్ చేసిన లిస్ట్‌ను శుక్రవారం రిలీజ్ చేసింది. జాబితాలో ఉన్న ప్లేయర్లను ఓటింగ్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు పేర్కొంది. మెజార్టీ ఓటింగ్ దక్కించుకున్న ఆటగాడికి ఆదివారం ఫైనల్ మ్యాచ్ అనంతరం ఈ అవార్డును ఐసీసీ అందజేస్తుంది. అవార్డుతో పాటు ప్రైజ్‌మనీ కూడా ఉంటుంది. ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్ ఈ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. ఈ టోర్నీలో బ్యాటింగ్, బౌలింగ్ ప్రదర్శనతో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో ఇంగ్లాండ్ మొత్తం ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా అందులో ఆరింట్లో నెగ్గింది. అయితే ఆరు మ్యాచ్‌ల్లో నెగ్గిన సందర్భాల్లో నాలుగుసార్లు విల్ జాక్స్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కడం విశేషం. 8 మ్యాచ్‌ల్లో 226 పరుగులు బాదగా, 9 వికెట్లు పడగొట్టాడు. పాకిస్థాన్ బ్యాటర్ షహిబ్‌జాదా ఫర్హాన్ ఈ రేస్‌లో ఉన్నాడు. అతడు ఈ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా టాప్‌లో ఉన్నాడు. అతడు ఆరు మ్యాచ్‌ల్లో 76.60 సగటుతో 383 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. అతడు శ్రీలంక, నమీబియాతో మ్యాచ్‌ల్లో శతకాలు నమోదు చేశాడు. అయితే సింగిల్ టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు, అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్‌గానూ ఫర్హాన్ రికార్డ్ కొట్టాడు. సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు చేరడంలో కీలక పాత్ర పోషించాడు పేసర్ లుంగి ఎంగ్డి. ఈ టోర్నీలో ఏడు మ్యాచ్‌ల్లో ఎంగ్డి పొదుపుగా బౌలింగ్ చేస్తూ 12 వికెట్లు నేలకూల్చాడు. టోర్నీ ఆసాంతం నిలకడగా రాణించాడు. ముఖ్యంగా కెనడాపై 4, అఫ్గానిస్థాన్‌పై ఉత్కంఠ మ్యాచ్‌లో 3 వికెట్లు దక్కించుకున్నాడు. సూపర్ 8లో భారత్‌పై వికెట్ పడగొట్టకున్నా నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 15 పరుగులే ఇచ్చాడు. సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ కూడా నిలకడగా ఆడాడు. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడుసార్లు 50ం స్కోర్లు నమోదు చేశాడు. తొలి మ్యాచ్‌లో కివీస్‌పై 86 పరుగులు బాది నాటౌట్‌గా నిలిచాడు. తర్వాత వెస్టిండీస్‌పైనా 86 రన్స్ చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొత్తం 286 పరుగులు చేశాడు. ఇక సూపర్ 8 లో భారత్‌తో మ్యాచ్‌లో జోరుమీదున్న ఇషాన్ కిషన్ వికెట్ పడగొట్టాడు. న్యూజిలాండ్ యంగ్ బ్యాటర్ రచిన్ రవీంద్ర ఈ టోర్నీలో బ్యాట్ కంటే ఎక్కువగా బంతిలోనే రాణించాడు. హిట్టర్‌గా పేరున్న రచిన్ పరుగులు తక్కువగానే చేసినప్పటికీ ఫుల్‌టైమ్ బౌలర్‌కు ధీటుగా వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలకం అయ్యాడు. తప్పక నెగ్గాల్సిన సూపర్ 8 పోరులో శ్రీలంకపై నాలుగు వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు.






# హార్దిక్ పాండ్యాపై ప్రశంసల జల్లు

ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన సెమీఫైనల్ పోరులో హార్దిక్ పాండ్యా అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఇంగ్లాండ్‌పై భారత్ సాధించిన ఉత్కంఠభరిత విజయం తర్వాత టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ముఖ్యంగా ఆర్సీబీ దిగ్గజం, దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ హార్దిక్ పాండ్యాను 'బిగ్ మ్యాచ్ ప్లేయర్'గా అభివర్ణించాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం డుప్లెసిస్ మాట్లాడుతూ.. హార్దిక్ పాండ్యాలోని పోరాట పటిమను, క్లిష్ట పరిస్థితుల్లో అతను చూపించే సమయస్ఫూర్తిని కొనియాడారు. "ఒక ఆటగాడికి నైపుణ్యం ఎంత ముఖ్యమో, ఒత్తిడిని తట్టుకునే మనస్తత్వం కూడా అంతే ముఖ్యం. కొన్నిసార్లు టాలెంట్ కంటే ఆటగాడి క్యారెక్టర్‌ను బట్టి వారిని ఎంపిక చేయడం సరైన నిర్ణయం అవుతుంది. పాండ్యా అటువంటి క్యారెక్టర్ ఉన్న ప్లేయర్, అతను పెద్ద స్టేజ్ కోసమే పుట్టినట్లుగా కనిపిస్తాడు" అని డుప్లెసిస్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ తన విలువను నిరూపించుకున్నాడు. ముందుగా బ్యాటింగ్‌లో కేవలం 12 బంతుల్లోనే 27 పరుగులు (3 ఫోర్లు, 2 సిక్సర్లు) చేసి, భారత జట్టు స్కోరును 253 పరుగుల భారీ లక్ష్యం వైపు తీసుకెళ్లడంలో తనవంతు పాత్ర పోషించాడు. ఆ తర్వాత బౌలింగ్‌లో అత్యంత కీలకమైన సమయంలో బరిలోకి దిగి, ఇంగ్లాండ్ బ్యాటర్లు ఫిల్ సాల్ట్, సామ్ కరన్‌ల వికెట్లను తీసి ప్రత్యర్థి జట్టును ఒత్తిడిలోకి నెట్టాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ గెలుపు దిశగా సాగుతున్న సమయంలో హార్దిక్ వేసిన పెనాల్టీ ఓవర్ మ్యాచ్ గమనాన్నే మార్చేసింది. 41 ఏళ్ల డుప్లెసిస్ మాట్లాడుతూ, కోచ్‌లు ఆటగాళ్లను ఎంపిక చేసేటప్పుడు కేవలం టాలెంట్‌ను మాత్రమే కాకుండా, వారిలో ఉన్న 'ధైర్యాన్ని' డా చూస్తారని వివరించాడు హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లు ఒత్తిడి పెరిగే కొద్దీ మరింత మెరుగ్గా రాణిస్తారని.. అటువంటి ధైర్యం, క్యారెక్టర్ ఉన్న వ్యక్తులు జట్టుకు ఎంతగానో ఉపయోగపడతారని డుప్లెసిస్ అభిప్రాయపడ్డాడు. 2024 వరల్డ్ కప్‌లోనూ భారత్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించిన హార్దిక్ పాండ్యా.. ఇప్పుడు 2026లో కూడా అదే జోరును కొనసాగిస్తూ టీమిండియాకు ప్రధాన ఆయుధంగా మారాడు. ఈ సెమీఫైనల్ విజయంతో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. హార్దిక్ పాండ్యా ప్రదర్శన అభిమానులకు, మాజీ ఆటగాళ్లకు కూడా ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.

# ఓడిపోయినా.. చివరి వరకు పోరాడాం.!

### ఇంగ్లాండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కలమ్




టీ20 ప్రపంచకప్ రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఏడు పరుగుల తేడాతో టీమిండియా అద్భుత విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ కీలక మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఆటగాడు జాకబ్ బేతల్ టీం ఇండియా బౌలర్లపై చివరి వరకు ధైర్యంగా పోరాడాడు. అయితే, మ్యాచ్ చివరి దశలో భారత బౌలర్లు పరుగులను నియంత్రించడంలో, కీలక వికెట్లు తీయడంలో విజయవంతమయ్యారు. ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రా వేసిన రెండు ఓవర్లలో ఇంగ్లాండ్ బ్యాటర్లు పరుగులు రాబట్టడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. బుమ్రా ఓవర్‌లోనే జాకబ్ బేతల్ రనౌట్ అవ్వడం ఇంగ్లాండ్‌కు చావుదెబ్బగా మారింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు తీయడమే కాకుండా, సెంచరీ వీరుడైన జాకబ్ బేతల్‌ను రనౌట్ రూపంలో పెవిలియన్‌కు పంపడంలో కీలక పాత్ర పోషించాడు. అక్షర్ పటేల్ ఫీల్డింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి టీం ఇండియా విజయానికి దోహదపడ్డాడు. మ్యాచ్ అనంతరం ఇంగ్లాండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కలమ్ తమ జట్టు ఓటమిపై స్పందించారు. "మేము విజయం కోసం చివరి వరకు పోరాడాం. చివరి ఓవర్లలో భారత బౌలర్లు పుంజుకోవడమే మా ఓటమికి ప్రధాన కారణం" అని ఆయన పేర్కొన్నారు. మ్యాచ్ ఆరంభంలో బ్రూక్ వదిలేసిన క్యాచ్ టీం ఇండియా భారీ స్కోర్‌కు పునాది వేసిందని, అలాగే చివరి దశలో బౌలింగ్‌లో టీం ఇండియా అద్భుతంగా పుంజుకుందని మెక్‌కలమ్ విశ్లేషించారు. వరుస విరామాలతో వికెట్లను కోల్పోవడమే కాకుండా, జాకబ్ బేతల్ రనౌట్ అవ్వడంతో మ్యాచ్ ఒక్కసారిగా మలుపు తిరిగిందని, అక్కడే తమ ఓటమి ఖరారు అయిపోయిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పరుగులు రాబట్టడం చాలా కష్టంగా మారిందని, అతని స్పెల్ తమ ఓటమిని శాసించిందని బ్రెండన్ మెక్‌కలమ్ పేర్కొన్నారు. తమ జట్టు కుర్రాడు జాకబ్ బేతల్ ఆడిన అద్భుతమైన ఇన్నింగ్స్‌ను మెక్‌కలమ్ కొనియాడారు. అతడు ఎంతటి గొప్ప ఆటగాడో మరోసారి ప్రపంచానికి తెలిసిందని మెక్‌కలమ్ అన్నారు. 250 పరుగుల భారీ లక్ష్యం ఉన్నప్పటికీ, తమ జట్టు చివరి వరకు పోరాడిందని మెక్‌కలమ్ పేర్కొన్నారు. ఓడిపోయినప్పటికీ, తమ జట్టు చూపించిన ధైర్యం చూసి తాను గర్వపడుతున్నానని తెలిపారు.




## పెద్ది.. అచ్చియమ్మ సర్ ప్రైజ్


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ చిత్రం 'పెద్ది'. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఇవాళ తన 29వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం ఆమెకు వినూత్నంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఒక స్పెషల్ వీడియోను విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ 'అచ్చియమ్మ' అనే పల్లెటూరి యువతి పాత్ర పోషిస్తోంది. ఇందులో దర్శకుడు బుచ్చిబాబు తనదైన శైలిలో జాన్వీ అందాన్ని వర్ణించిన తీరు ఆకట్టుకుంటోంది. "కాటుక అక్కర్లేని ఆ కళ్లు, ముక్కుపుడక అక్కర్లేని ఆ ముక్కు.. అంటే అలంకరణ అక్కర్లేని అరుదైన చికిరియే ఈ చికిరి" అంటూ ఆయన చెప్పిన మాటలతో ఉన్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రామ్ చరణ్ సరసన జాన్వీ నటిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి వృద్ధి సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే చివరి దశకు చేరుకున్న ఈ సినిమా షూటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. చిత్రాన్ని ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు

### రామ్ చరణ్ స్పెషల్ బర్త్ డే విషెస్

షూటింగ్ సమయంలో చరణ్, జాన్వీ ఇతర టీమ్ మెంబర్స్‌తో సరదాగా గడుపుతున్న లైట్ హార్టెడ్ మూమెంట్స్ ఈ వీడియోలో హైలైట్‌గా నిలిచాయి. ఈ సందర్భంగా చరణ్ స్పందిస్తూ.. "మా అచ్చియమ్మ, ఎంతో హుందాగా ఉండే జాన్వీ కపూర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. తన వృత్తి పట్ల ఆమెకున్న ప్యాషన్, నిబద్ధత చూడటం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది తనకి అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని రాసుకొచ్చారు.

## 'అసభ్యకర జూమ్' కల్చర్..

### హీరోయిన్ సప్తమి పోరాటానికి శివ రాజ్‌కుమార్ మద్దతు!





నటీమణుల పట్ల కొందరు కెమెరామెన్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రదర్శిస్తున్న వైఖరిపై కన్నడ చిత్ర పరిశ్రమలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. సినిమా వేడుకల్లో నటీమణుల ప్రతిభను, వారి శ్రమను గుర్తించాల్సింది పోయి, కేవలం వారి శరీర భాగాలను అసభ్యకరంగా జూమ్ చేస్తూ వీడియోలు తీయడంపై 'కాంతార' ఫేమ్ సప్తమి గౌడ ఘాటుగా స్పందించింది. ప్రొఫెషనల్ ఫొటోగ్రఫీ ముసుగులో జరుగుతున్న ఈ "బాడీ ఆబ్జెక్టిఫికేషన్" సంస్కృతి సమాజ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. కేవలం వ్యూస్ కోసం నటీమణుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి ధోరణి తక్షణమే ఆగిపోవాలని ఆమె డిమాండ్ చేసింది. ఈ అంశంలో సప్తమి గౌడకు ప్రముఖ సినీ నటుడు శివ రాజ్‌కుమార్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా ఒక ఘాటైన లేఖను విడుదల చేసిన ఆయన, మహిళలను గౌరవించడం అనేది ఒక ప్రాథమిక సంస్కారమని గుర్తుచేశారు. నటీమణులను కేవలం వస్తువులుగా చూడటం ఆపేయాలని హితవు పలుకుతూ, #ActorsNotObjects అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఈ 'జూమ్ కల్చర్'కు వ్యతిరేకంగా తన నిరసనను తెలియజేశారు. ఆయన కుమార్తె, నిర్మాత నివేదిత రాజ్‌కుమార్ కూడా ఈ గళానికి తోడై, మహిళలను కేవలం ఒక శరీరంగా చూడటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, నోరా ఫతేహి వంటి అగ్ర తారలు ఇటువంటి అసభ్యకర ఫొటోగ్రఫీపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కన్నడ పరిశ్రమ నుంచి రుక్మిణి వసంత్, ఆషిక రంగనాథ్, దివ్య స్పందన వంటి నటీమణులు కూడా సప్తమికి బాసటగా నిలుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సెలబ్రిటీల వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ప్రస్తుతం పరిశ్రమలో బలంగా వినిపిస్తోంది.

## పుకార్లకు మరింత బలం...

### ఒకే కారులో వచ్చిన విజయ్, త్రిష



తమిళ సినీ పరిశ్రమలో దశాబ్దాలుగా వెలుగొందుతున్న నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్, ప్రముఖ నటి త్రిషల మధ్య ఉన్న ఏదో ఉందంటూ వస్తున్న పుకార్లు ఇప్పుడు మరోసారి కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. తన భర్తకు ఒక నటితో సంబంధం ఉందంటూ విజయ్ భార్య సంగీత ఇటీవల సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి తరుణంలో, చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్–త్రిష జంట ఒకే కారులో కలిసి రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ప్రముఖ నిర్మాత కల్పతి ఎస్. సురేశ్ కుమారుడి వివాహ వేడుకకు తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన దిగ్గజాలంతా హాజరయ్యారు. అయితే, అందరి కళ్లు మాత్రం విజయ్, త్రిషలపైనే నిలిచాయి. వారిద్దరూ కలిసి ఒకే కారులో రావడం, వేడుకలో పక్కపక్కనే కూర్చుని సందడి చేయడం చూసిన వారంతా వారి మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమేనా? లేక అంతకు మించి ఏమైనా ఉందా? అనే చర్చలు మొదలుపెట్టారు. గతంలో వీరిద్దరూ 'ఘిల్లి', 'తిరుపాచి', 'కురువి', 'లియో' వంటి చిత్రాల్లో కలిసి నటించారు. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య ఏదో ఉందనే ఊహాగానాలు ఉన్నప్పటికీ, ఎప్పుడూ ఇలా బహిరంగంగా ఒకే కారులో కనిపించిన దాఖలాలు లేవు. విజయ్ వ్యక్తిగత జీవితం చుట్టూ వివాదాలు నడుస్తున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. గత డిసెంబర్‌లోనే విజయ్ భార్య సంగీత విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడిస్తూ, తన భర్తకు ఒక నటితో అనుబంధం ఉందని చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద తుపానును సృష్టించాయి. ప్రస్తుతం ఈ విడాకుల కేసు చెంగల్పట్టు కుటుంబ న్యాయస్థానంలో కొనసాగుతోంది. అటు రాజకీయంగా చూస్తే, రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం విజయ్ తన శక్తియుక్తులను



## పెళ్లి పీటలు ఎక్కబోతున్న హీరో బెల్లంకొండ శ్రీనివాస్

వధువు వివరాలను గోప్యంగా ఉంచిన వైనం యాక్షన్ చిత్రాలతో వెండితెరపై తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల మార్చి 8న ఆయన నిశ్చితార్థ వేడుక జరగనుంది. గత కొన్నేళ్లుగా ఒక యువతితో ప్రేమలో ఉన్న శ్రీనివాస్, ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో తన స్నేహితురాలిని పెళ్లాడబోతున్నాడు. ఈ వేడుకను అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో చాలా ప్రైవేట్‌గా నిర్వహించనున్నట్టు సమాచారం. వధువు వివరాలను ప్రస్తుతానికి గోప్యంగా ఉంచారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతే ఈ జంట పెళ్లి పీటలు ఎక్కాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ వార్త బయటకు రావడంతో బెల్లంకొండ అభిమానులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## శ్రీరామ నవమి కానుకగా...

'కోర్ట్' చిత్రంతో మెప్పించిన హర్ష్ రోషన్, శ్రీదేవి జంట మళ్లీ 'బ్యాండ్ మేళం' అంటూ ఆడియెన్స్ ముందుకు రానుంది. బ్లాక్ బస్టర్ రచయిత కోన వెంకట్ నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం రూపు దిద్దుకుంది. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కావ్య, శ్రావ్య ఈ మూవీని నిర్మించారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని మార్చి 26న రిలీజ్ చేయబోతోన్నారు. 'బ్యాండ్ మేళం' టీజర్, ట్రైలర్, మాస్ పెప్పీ సాంగ్ 'తిప్పా కుం టున్నావ్', మంచి మెలోడీ సాంగ్ 'పల్లెలోని సందల్లన్ని మీవే' వంటివి ఆడియెన్స్‌లో సినిమా పట్ల అంచనాల్ని పెంచేసింది. యూత్ ఆడియెన్స్‌లో ఇప్పటికే మంచి అంచనాలను సృష్టించిన ఈ చిత్రం శ్రీరాముడి ఆశీస్సులతో శ్రీరామ నవమి సందర్భంగా రిలీజ్ కాబోతోంది. మార్చి 26న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేశారు.

## 'కన్నప్ప' బ్యూటీ సైలెంట్ గా షాక్



'కన్నప్ప' చిత్రంతో ప్రీతీ ముకుందన్ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన బ్యూటీ. అప్పటికే టాలీవుడ్ లో 'ఓం బీం భుష్ 'అనే చిత్రంతో ఎంట్రీ ఇచ్చినా? ఆ సినిమా రీచ్ అవ్వకపోడంతో ప్రీతీ పేరు ఎక్కడా బయటకు రాలేదు. అలాగని 'కన్నప్ప' హిట్ చిత్రం కాదు. మంచు ఫ్యామిలీ సినిమా కావడం సహా పాన్ ఇండియాలో పెద్ద ఎత్తున ప్రచారం దక్కడంతో? ప్రీతీ ముకుందన్ పేరు టాలీవుడ్ లో సంచలనంగా మారింది. నెమలి పాత్రలో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అందం, అభినయంతో మంత్ర ముగ్దుల్నిచేసింది. ఆ తర్వాత మళ్లీ మరో తెలుగు సినిమాలో ఛాన్స్ అందుకోలేదు. కానీ ఈ బ్యూటీ చాప కింద నీరులా బాలీవుడ్ లో కూడా విస్తరిస్తుంది. ఏకంగా ఓ సినిమా షూటింగ్ ని సైతం క్లైమాక్స్ కు తీసుకొచ్చి సర్ ప్రైజ్ చేసింది. ఇంతకీ ఏంటా సినిమా అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీక్ ఆర్యన్ కథానాయకుడిగా మృగ్ దీప్ సింగ్ లాంబా 'నాగ్జిల్లా' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్లగా చాలా మంది భామల్ని పరిశీలించారు. కానీ ఎవర్ని ఎంపిక చేసారు ? అన్నది మాత్రం అధికారికంగా ప్రకటించలేదు. దీంతో హీరోయిన్ స్థానం ఇంకా ఖాళీగానే ఉందని అంతా అనుకుంటున్నారు. కానీ ఆ స్థానంలో ప్రీతీముకుందన్ ఎంపిక చేసి సైలెంట్ గా షూటింగ్ కూడా పూర్తి చేస్తున్నారని ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందిఇప్పటికే ఆమె పాత్రకు సంబంధించి కీలకమైన సన్నివేశాలు పూర్తి చేసారు. మరో ఏడు రోజుల పాటు షూటింగ్ కు హాజరైతే ఆమె పార్టు పూర్తవుతుంది.